

నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నల్గొండ
యాదాద్రి
సూర్యాపేట

బుధవారం 09, జూలై 2025 పేజీలు - 8

# భూ సమస్యలపై వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి

## జిల్లా కలెక్టర్ హనుమంతరావు



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : రెవెన్యూ సదస్సులో, భూభారతి లో వివిధ భూ సమస్యల పై వచ్చిన దరఖాస్తులను రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు అన్నారు. మంగళ వారం యాదగిరిగుట్ట తహసిల్దార్ కార్యాలయంలో రెవెన్యూ సదస్సులు, భూభారతి లో వచ్చిన దరఖాస్తులను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూ భారతి, రెవిన్యూ సదస్సులో ప్రజల నుండి వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి ప్రాధాన్యం ఇచ్చి పెండింగ్ లేకుండా డిస్పోజ్ చేయాలన్నారు. భూ భారతి రెవిన్యూ సదస్సులో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చేపడుతున్న చర్యలను క్షేత్రస్థాయిలో పరిశీలించి, సంబంధించిన అన్ని దరఖాస్తులను క్లియర్ చేయాలని అన్నారు. అన్ని మాడ్యుల్స్ లో దాఖలైన భూ భారతి దరఖాస్తులను పెండింగ్ ఉంచకుండా వెంటనే పరిష్కరించేందుకు చొరవ చూపాలి అన్నారు. భూ భారతి దరఖాస్తుల పరిశీలన ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ఇప్పటివరకు వచ్చిన దరఖాస్తులను మండల తహ సీల్దార్ లాగిన్‌లో ఉన్న దరఖాస్తులను వేగవంతంగా పరిష్కరించేందుకు కృషి చేయాలని అధికారులకు సూచించారు. దరఖాస్తులను క్షేత్రస్థాయిలో విచారణ జరిపి అవసరమైన రికార్డులను కూడా క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలన్నారు. రెవిన్యూ పరంగా ఎలాంటి తప్పి దాలకు తావు లేకుండా చూడాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అనంతరం ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల పై ఎంపీడీవో తో సమీక్షిస్తూ... ఇళ్లు మంజూరి అయ్యి ఇంకా ఇళ్లు మొదలు పెట్టని వారితో మాట్లాడి వారి ఆర్థిక పరిస్థితుల గురించి తెలుసుకొని డబ్బులు లేకపోతే మహిళా సంఘాల ద్వారా లోన్ ఇప్పించి త్వరగా ఇళ్లు మొదలు పెట్టుకునేలా చర్యలు చేపట్టాలన్నారు.పురోగతిలో ఉన్న ఇండ్ల నిర్మాణపు పనులు వేగవంతంగా లబ్ధిదారులు

మిగతా 2లో

### ఎంఆర్‌పి ధరలకు మించి ఎరువులు అమ్మిన వారి పై

# కఠిన చర్యలు తప్పవు

## జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

***నల్గొండ జిల్లా బ్యూరో***



ప్రభుత్వం నిర్దేశించిన ఎంఆర్‌పి ధరలకు మించి ఎరువులను అమ్మినా లేదా ఇతర ఎరువులతో లింకు పెట్టినా అలాంటి వారి పై కఠిన చర్యలు తీసుకుంటామని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి హెచ్చరించారు. జిల్లాలో యూరియాతో సహా అన్ని ఎరువులు సరిపోయినంతగా నిల్వలు ఉన్నాయని, అందువల్ల రైతులెవరు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని ఆమె స్పష్టం చేశారు. ఈ మేరకు జిల్లా కలెక్టర్ మంగళవారం ఒక ప్రకటన విడుదల చేస్తూ జిల్లాలోని అన్ని మండలాలలో తగినంతగా ఎరువుల నిలువలు ఉన్నాయని, ఈ నెలాఖరు వరకు ఎలాంటి ఎరువుల కొరతలేదని, జిల్లాలోని అన్ని మండలాలలో ప్రతిరోజు 9000 మెట్రిక్ టన్నుల ఎరువులు అందుబాటులో ఉండేలా చూస్తున్నామని, ఈ నెలాఖరు వరకు ఎలాంటి కొరతలేదని స్పష్టం చేశారు. అంతేకాక జూలై 15 నుండే ఆగస్టు నెలకు అవసరమైన బఫర్ ఎరువులను సిద్ధంగా ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని చెప్పారు. ప్రైవేటు ఎరువుల డీలర్లు లేదా ఇతరులు ఎవరైనా ప్రభుత్వం నిర్దేశించిన ఎమ్మార్పీ ధరలకే ఎరువులను విక్రయించాలని, యూరియా ఇతర ఎరువులు అమ్మేందుకు ఇతర ఎరువులతో ఎట్టి పరిస్థితులలో లింకు పెట్టవద్దని, ఎవరైనా అలా చేసినట్లయితే కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ఆయా మండలాలలో అందుబాటులో ఉన్న ఎరువుల వివరాలను విడుదల చేశారు.

# కొలనుపాక శ్రీ సోమేశ్వర స్వామి ఆలయాన్ని ప్రసాద్ పథకంలో చేర్చుట

## - ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి

***భువనగిరి జిల్లా బ్యూరో***



యాదాద్రి-భువనగిరి జిల్లా ఆలేరు మండలంలోని కొలనుపాక గ్రామంలో విరాజిల్లుతున్న శ్రీ సోమేశ్వర స్వామి ఆలయాన్ని ప్రసాద్ 2.0 పథకంలో చేర్చాలని, భువనగిరి పార్లమెంటు సభ్యులు చామల కిరణ్ కుమార్ రెడ్డి చేసిన విజ్ఞప్తికి కేంద్ర పర్యాటక శాఖ నుంచి సానుకూల స్పందన లభించింది అని తెలిపారు. చాళుక్యుల కాలం నాటిది కావడంతో ప్రాచీన శిల్పకళా సంపదను కలిగి ఉన్న ఈ ఆలయం, కాకతీయుల కాలంలో మరింత విస్తరించి, ప్రస్తుతం లక్షలాది భక్తులను ఆకర్షిస్తోంది. ముఖ్యంగా శివరాత్రి సందర్భంగా దేశం నలుమూలల నుంచి భక్తులు తరలివస్తున్నారు. పక్కనే ఉన్న 2000 సంవత్సరాల జైన మందిరంతో ఈ ప్రదేశం బహుళ మతాలకు సంబంధించిన యాత్రా క్షేత్రంగా అభివృద్ధి చెందుతోంది.జాతీయ రహదారి 163కు సమీపంలో ఉండటంతో, ఈ ఆలయాన్ని ప్రసాద్ పథకంలో చేర్చడం వల్ల పర్యాటక వసతులు, శిల్పాల పరిరక్షణ, సౌందర్యీకరణ, డిజిటల్ మ్యూజియం అభివృద్ధి వంటి అంశాలకు నిధులు లభించనున్నాయి.ఈ నేపథ్యంలో కేంద్ర పర్యాటక శాఖ మంత్రి గజేంద్ర సింగ్ షెకావత్ , ఎంపీ కిరణ్ కుమార్ రెడ్డి ప్రతిపాదనను ఆమోదిస్తూ సంబంధిత శాఖలకు నిబంధనల ప్రకారం తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్టు తెలియజేశారు.ఈ దశలో భువనగిరి లోక్‌సభ నియోజకవర్గానికి చెందిన ప్రజలకు ఇది గర్వకారణం అని, ఆలయం అభివృద్ధి ద్వారా ఈ ప్రాంత పర్యాటక, ఆర్థిక రంగాలు మరింత మెరుగవుతాయని భువనగిరి పార్లమెంటు ప్రాంత ప్రజలు నమ్ముతున్నారు అని అన్నారు.

# స్వర్ణగిరిలో సుదర్శన నరసింహ హవనం

***భువనగిరి జిల్లా బ్యూరో***



స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో లోక కళ్యాణం కొరకు సుదర్శన నరసింహ హవనం నిర్వహించారు. ఉదయం 10:30 లకు జగదేక చక్రవర్తి అయిన శ్రీ పద్మావతి గోదాదేవి సమేత శ్రీ వేంకటేశ్వర స్వామి వారికి పట్టు పీతాంబరాలు ధరింపజేసి మరియు సువర్ణభరిత వజ్రాభరణాలతో,సుగంధ భరిత పుష్పమాలలతో అలంకరించి అర్చక స్వాములు స్వామివారి విశిష్ట కళ్యాణ మహోత్సవాన్ని శ్రీవారి వైభవోత్సవ మండపంలో వేదమంత్రాలతో మంగళ ధ్వనుల మధ్య అంగరంగ వైభవంగా నిర్వహించారు.భక్తులు శ్రీ స్వామివారి కల్యాణమహోత్సవాన్ని తిలకిస్తూ దివ్యానుభూతిని పొందారు.ప్రతిరోజు స్వర్ణగిరి దివ్య క్షేత్రంలో అఖిలాండకోటి బ్రహ్మాండ నాయకుడి అన్న ప్రసాద వితరణలో భాగంగా సుమారు 3000 మందికి పైగా భక్తులు నిత్యాన్న ప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం 6:30 కు ఆదిమధ్యాంతరహితుడైన స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని మాడవీధులలో శోభాయ మానంగా ఊరేగిస్తూ భక్తుల గోవింద నామస్మరణలతో మేళతాళ మృదంగ మంగళ ధ్వనుల మధ్య శ్రీ స్వామివారికి తిరువీధి ఉత్సవ సేవను ఘనంగా నిర్వహించారు.తిరువీధి ఉత్సవ సేవ అనంతరం శ్రీ వేంకటేశ్వర స్వామి వారు దేదీప్యమానంగా వెలుగుతున్న సహస్రదీప కాంతుల మధ్య ఊయలలో ఆసీనులై భక్తులకు దర్శనమిచ్చారు.అర్చక స్వాములు వేదమంత్రోచ్చారణలతో శ్రీ స్వామివారిని అర్చించి కర్పూర మంగళహారతులు సమర్పించారు.భక్తులు నయనానందకరంగా శ్రీవారినీ దర్శించుకున్నారు. స్వర్ణగిరి శ్రీ వేంకటేశ్వర స్వామి వారిని దర్శించుకున్న పలువురు ప్రముఖులు.

# వీడియో కాన్ఫరెన్స్‌లో పాల్గొన్న వ్యవసాయ విస్తరణ అధికారులు



మునుగోడు, మేజర్‌న్యూస్ : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన రైతుల కోసం ప్రవేశపెట్టిన రైతు నేస్తం వీడియో కాన్ఫరెన్స్ లో అధిక సాంద్రత పత్తి సాగుపై శాస్త్రవేత్తలు చెప్పిన విషయాలను మంగళవారం కొంపల్లి రైతు వేదికలో వ్యవసాయ విస్తరణ అధికారులు పాల్గొని సలహాలు సూచనలు స్వీకరించారు. సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రతి రైతు రైతు నేస్తం కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇచ్చారు ఈ కార్యక్రమంలో కొంపెల్లి వ్యవసాయ విస్తరణ అధికారి పాలకూరి యాదగిరి గౌడ్, చల్మెడ వ్యవసాయ విస్తరణ అధికారి షేక్ వహీద్ వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

# బాలాజీనగర్‌లో పశు ఆరోగ్య శిబిరం



కోదాడ, మేజర్‌న్యూస్ : కోదాడ పట్టణం బాలాజీనగర్‌లో శ్రీ సత్యసాయి సేవా సమితి ట్రస్ట్, పశుసంవర్డక, పశు సంవర్ధక శాఖ సంయుక్తంగా మంగళవారం పశు ఆరోగ్యం శిబిరం నిర్వహించారు. ఈ శిబిరాన్ని జిల్లా పశు వైద్య, పశు సంవర్ధక అధికారి డా.దాచేపల్లి శ్రీనివాసరావు ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ ఉత్తమ పాడి పశువు సంవత్సరానికి ఒక మారు దూడను ఇచ్చి పది మాసాలు పుష్కలంగా పాలు ఇవ్వాలన్నారు. అప్పుడే ఆ పశువు పశుపోషకులకు లాభసాటిగా ఉంటుందని తెలిపారు. అలా పశువు ఉత్తమ లక్షణాలతో రైతులకు పాల సిరులు కురిపించాలంటే సమయానుకూలంగా దానికి కావలసిన పోషకాహారం అందించాలని సూచించారు. పశువుకి ప్రతీ రోజు 50 గ్రాముల ఖనిజ లవణ మిశ్రమం, నెలలో పదిరోజులు కాల్షియం, మూడు మాసాలకి ఒక మారు నత్తల నివారణ మందులు ఇవ్వాలని సూచించారు. అనంతరం పశుపోషకులకు ఖనిజ లవణ మిశ్రమం. కాల్షియం మేలు రకం పశు గ్రాస విత్తనాలు పశుగ్రాసం ఉచితంగా పంపిణీ చేశారు.స్థానిక అసిస్టెంట్ డైరెక్టర్ డా పి.పెంటయ్య మాట్లాడుతూ జిల్లాలో 18 పశుఆరోగ్యశిరాలు నిర్వహించడానికి ముందుకు వచ్చిన శ్రీ సత్యసాయి సేవా సమితి ట్రస్ట్‌కి కృతజ్ఞతలు తెలిపారు. శిబిరంలో 84 పశువులకి గర్భకోశవ్యాధులకి చికిత్సలు 157 దూడలకు నట్టల నివారణ, 65 పశువులకి పేలు గోమార్ల నిర్వహణ, 44 పశువులతో సాధారణ చికిత్సలు అందించి నట్లు తెలిపారు. ఈ పశు ఆరోగ్య శిబిరంలో శ్రీ సత్య సేవా సమితి సేవకులు నీటిపారుదల శాఖ ఎక్జిక్యూటివ్ ఇంజనీర్ లక్ష్మారెడ్డి, కోదాడ, చిలుకూరు, మునగాల హుజూర్నగర్ అనంతగిరి మండలాల పశువైద్య సహాయ శస్త్రచికిత్సలు. డా బి.మధు, కే.వీరారెడ్డి, శ్రీనివాస్, మమత, హరిత, శ్రీనివాసరెడ్డి, డా.సురేంద్ర, శ్రీ సత్యసాయి సేవాసమితి జిల్లా ఇంచార్జి బాబురావు పశువైద్య సిబ్బంది పాల్గొన్నారు.

# ఘనంగా కునూరు సైదిరెడ్డి జన్మదిన వేడుకలు



గుర్రంపోడ్, మేజర్ న్యూస్ : గుర్రం పోడు మండల కేంద్రానికి చెందిన బిఆర్ఎస్ మండల నాయకులు కునూరు సైదిరెడ్డి జన్మదిన వేడుకలను మంగళవారం మండల కేంద్రంలో ఆయన అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ఫోటో ఫ్రేమ్ తో భారీ స్థాయిలో ఏర్పాటు చేసిన కేక్ కట్ చేసి డీజే పాటలతో ధూమ్ ధాం పాటలతో సంబరాలు చేశారు. మండల వ్యాప్తంగా ఆయన అభిమానులు కేకులు కట్ చేయించి శాలువాలతో సన్మానించి ఆయనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.

# రెవెన్యూ అధికారులు క్షుణ్ణంగా పరిశీలించాలి

(మొదటిపేజీ తరువాయి)

పూర్తి చేసేలా సంబంధిత అధికారులు కృషి చేయాలన్నారు. పేద వారికి ఇళ్లు కట్టిస్తే దానికి మించినది ఇంకొకటి ఉండదని తదనుగుణంగా ఇళ్లు నిర్మాణ పనులు పూర్తి చేసుకొని గృహ ప్రవేశాలు చేపట్టేలా చూడాలన్నారు.ప్రతి సోమవారం బేస్మెంట్ లెవెల్, పిల్లర్ లెవెల్, స్లాబ్ లెవెల్ పూర్తి అయిన వారి ఖాతాలో డబ్బులు జమ చేయడం జరుగుతుందన్నారు. సమావేశంలో సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# ప్రైవేట్ స్కూళ్ల దోపిడి ఇకనైనా ఆపరా ?

## – ఆర్‌విఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు మామిడి శోభన్ బాబు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఆర్‌విఎస్‌పి రాష్ట్ర అధ్యక్షులు మామిడి శోభన్ బాబు పలు ప్రైవేట్ స్కూళ్లను పరిశీలించి ఆయన మాట్లాడుతూ నిజానికి విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందే విద్యార్థులు తల్లిదండ్రులతో ప్రైవేటు పాఠశాలల యాజమాన్యాలు జీవో నంబరు 1 ప్రకారం గవర్నింగ్ బాడీ సమావేశాలు నిర్వహించి ఫీజులను నిర్ణయించాల్సి ఉంటుంది. ఆ సమావేశ తీర్మా నాల ప్రకారం పాఠశాలలు నడుచుకోవాల్సి ఉంటుంది. కానీ రాష్టంలో ఎక్కడా గవర్నింగ్ బాడీ సమావేశాలు నిర్వహిస్తున్న దాఖలాలు లేవు. వేలాది రూపాయలు వసూలు చేస్తున్నా గత ప్రభుత్వం విడుదల చేసినటువంటి మార్గదర్శకాల ప్రకారం, ప్రైవేటు పాఠశాలలో సౌకర్యాలను బట్టి ఫీజు ఉండాలి. పాఠశాల నిర్వహణ, ఉపాధ్యాయుల జీతాలు కలిపి 90 శాతంగా లెక్కవేసి మిగిలిన 10% పాఠశాల లాభంగా నిర్ణయించి దాన్ని బట్టే ఫీజులు నిర్ణయించాల్సి ఉంటుంది. ఆ లెక్కన చిన్న పాఠశాలకు ఎంత ఫీజు ఉండాలి? కార్పొరేట్ సంస్థలకు ఎంత ఫీజు ఉండాలనేది తెలుస్తుంది. ఆ ఫీజులు అమలు ఎలా ఉందనే విషయంపై జిల్లా విద్యాశాఖ అధికారులు నిరంతరం తనిఖీలు చేస్తూ పాఠశాలలను నియంత్రించాల్సి ఉంటుంది. కానీ ప్రభుత్వ నిబంధనలకు తూట్లు పొడుస్తూ స్కూళ్లను నడిపిస్తున్నటువంటి పాఠశాలలపై విద్యాశాఖ చర్యలు తూతూ మంత్రంగానే ఉన్నాయి. స్కూల్లో విద్యార్థి చేరేటప్పుడు ఉన్న ఫీజు ఆ మరుసటి సంవ త్సరం ఉండటం లేదు. పైగా స్కూల్‌లోనే పుస్తకాలు, యూనిఫాం, టై, బెల్టులు తమ వద్దనే కొనాలని కొనాలని విద్యార్థుల తల్లిదండ్రులపై ఒత్తిడి చేస్తున్నారు. నర్సరీ మొదలుకొని పదో తరగతి వరకు స్టడీ మెటీరియల్, అదీ ఇదీ అంటూ వేలాది రూపా యలు వసూలు చేస్తున్నా సంబంధిత అధికారులు పాఠశాలల వైపు కన్నెత్తి చూడక పోవడం విమర్శలకు తావిస్తోంది. విద్యా హక్కు చట్టం (ఆర్‌టిఈ) ప్రకారం, ప్రైవేట్ పాఠశాలలు తమ మొదటి తరగతి సీట్లలో 25% సీట్లను ఆర్థికంగా వెనుకబడిన, బలహీన వర్గాల పిల్లలకు ఉచితంగా అందించాలి. ఈ సీట్లు లాటరీ పద్ధతిలో కేటాయిస్తారు. కానీ ఎక్కడ అమలు చేయడం లేదని విమర్శలు ఉన్నాయి. యూనిఫామ్ పాఠ్య పుస్తకాల పేరుమీద వేలాది రూపాయలు వసూళ్లు చేస్తూ తల్లిదండ్రులు పీడిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ప్రైవేట్ స్కూల్లో అక్రమ దోపిడిని తగ్గించాలని అన్నారు.

### భద్రాచలం ఈఓ పై దాడులని ఖండించిన

# యాదగిరిగుట్ట దేవస్థానం ఉద్యోగుల యూనియన్



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : భద్రాచలం పట్టణంలోని శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానంకు సంబంధించిన పురుషోత్తపట్నం గ్రామంలో గల భూములు పరిరక్షించేందుకు వెళ్లిన ఈవో రమాదేవి మరియు వారి అర్చకులు, సిబ్బందిపై దాడులు చేయడం పట్ల తీవ్ర నిరసన వ్యక్తం చేస్తూ, అట్టి దాడులను యాదగిరిగుట్ట దేవస్థానం ఆలయ ఉద్యోగుల యూనియన్ తరపున తీవ్రంగా ఖండించడం జరిగింది. భద్రాచలం దేవస్థానమునకు చెందిన దేవాదాయ ధర్మాదాయ శాఖ సిబ్బంది, కార్యనిర్వహణాధికారి పై దాడికి కారణమైన వారిని చట్ట పరంగా శిక్షించాలని మరియు ఇట్టి విషయంలో ప్రభుత్వం చొరవ తీసుకుని ఆలయ భూములు కాపాడుకొనుట కోసం ఉద్యోగులకు తోడ్పాటు అందించగలరని కోరారు. ఈ కార్యక్రమంలో ప్రధాన దేవాలయాల జేఏసీ చైర్మన్ రమేష్ బాబు, ఏఈఓలు, పర్యవేక్షకులు, అర్చకులు, సిబ్బంది, మినిస్టీరియల్ సిబ్బంది పాల్గొన్నారు.

# పెన్‌పహాడ్‌లో ఇందిర మహిళ శక్తి సంబరాలు



పెన్‌పహాడ్, మేజర్‌న్యూస్ : ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మండల కేంద్రంలో సర్ఫ్ కార్యాలయంలో మహిళా సంఘాల సమావేశం ఏపిఎం అజయ్ నాయక్ ఆధ్వర్యంలో జరిగినది. ఈనెల 9 నుండి 16వ తారీఖు వరకు జరగబోయే కార్యక్రమం పై మంగళవారం మండల మహిళా సమైక్య ప్రత్యేక సమావేశం జరిగినది ఈ సమావేశంలో ఏపీఎం అజయ్ నాయక్ మాట్లాడుతూ బుధవారం నుండి అన్ని గ్రామాల్లో సంఘ బంధాల సమావేశం ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందిస్తున్న ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో భాగంగా మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు, చిరు వ్యాపారాల చేసుకునే వారిని గుర్తింపు, సంఘం బయట ఉన్న మహిళలను గుర్తించి సంఘంలో చేర్చుట గురించి, మహిళా టీ కొట్టు క్యాంటీన్, మహిళ సంఘాలకు పెట్రోల్ బంకులు, సోలార్ యూనిట్, మినీ గోదాములు, మహిళా సంఘాలకు బస్సు సౌకర్యాలు, సమావేశాలలో ఈ యూనిట్లపై చర్చ అదేవిధంగా సూర్యాపేట నియోజకవర్గంలో జరిగే వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమం గురించి తదితర అంశాలపై 16వ తారీకు వరకు జరిగే ఇందిరా మహిళా శక్తి సంబరాల కార్యక్రమము విజయవంతం చేయాలని ఆయన కోరినారు. గత సంవత్సరము సాధించిన టైలరింగ్, మార్కెటింగ్, ఎంటర్‌ప్రైజెస్, డిసిఆర్ టీ స్టాల్, విజయలపై సమీక్షా చేసి బెస్ట్ 5 గురు లబ్ధిదారులు లను మండల సమాఖ్య ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేయడం జరిగింది అని ఆయన తెలిపినారు. ఈ కార్యక్రమంలో మండల సమైక్య అధ్యక్షురాలు ఊటుకూరి మంజుల, కోశాధికారి నాగేంద్ర, సీసీలు పద్మావతి, ఆశ, శైలజ, శ్రీనిధి అసిస్టెంట్ మేనేజర్ జ్యోతి, స్వరూప, లత, విజయ, వివిధ గ్రామాల సంఘ బంధాల అధ్యక్షులు వివోఏలు పాల్గొన్నారు.

# ఔట్సోర్సింగ్ ఉద్యోగుల మహాధర్నాను విజయవంతం చేయాలి

## – రాష్ట్ర జేఏసీ వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్



దామరచర్ల, మేజర్‌న్యూస్ : 14 సంవత్సరాల నుండి ప్రభుత్వ శాఖలు, ప్రభుత్వ సంస్థలలో మరియు సొసైటీలలో విధులను నిర్వహిస్తున్న ఔట్సోర్సింగ్ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం మొండివైఖరి అవలంబిస్తుందని తెలంగాణ రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సురేష్ నాయక్ అన్నారు. సోమవారం దామరచర్ల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో సురేష్ నాయక్ మాట్లాడుతూ గత రెండు మూడు నెలల నుండి ఆర్థిక శాఖ నుండి అనుమతులు ఇవ్వకుండా అన్యాయంగా అక్రమంగా తొలగిస్తున్నారు, అవుట్సోర్సింగ్ ఉద్యోగులకు జీతాలు ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారూబీ. తొలగించిన వారిని విదులోకి తీసుకోవాలని, ఏజెన్సీ విధానం రద్దుచేసి ప్రభుత్వమే నేరుగా జీతాలు చెల్లించాలని మరియు ఔట్సోర్సింగ్ ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వానికి తెలియజేయడం కోసం శాంతియుత మార్గంలో రాష్ట్ర ఔట్సోర్సింగ్ ఉద్యోగుల జేఏసీ రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈనెల 12వ తేదీ ఇందిరా పార్క్ హైదరాబాద్ కేంద్రంలో చేసేటువంటి మహా ధర్నా కార్యక్రమానికి మేమంతా మద్దతు తెలుపుతున్నాము.

# ఘనంగా వై.ఎస్.ఆర్. జయంతి





మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : దివంగత నేత స్వర్గీయ డా,,వైఎస్ రాజశేఖర్ రెడ్డి 76 వ జయంతి సందర్భంగా మిర్యాలగూడ పట్టణంలోని బంగారుగడ్డ నందు వారి విగ్రహానికి మిర్యాలగూడ శాసనసభ్యులు బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ శంకర్ నాయక్ పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైఎస్ రాజశేఖర్ రెడ్డి కీర్తి అంతం లేనిది. వారు అందించిన పరిలపాలన, ఉమ్మడి తెలుగు రాష్ట్రానికి వారు చేసిన సేవలు తరతరాలకు ఆదర్శం అలాంటి గొప్ప నాయకుణ్ణి కోల్పోవడం కాంగ్రెస్ పార్టీకి, తెలుగు ప్రజలకు తీరని లోటు.. వారి స్థానాన్ని ఎవ్వరూ భర్తీ చేయలేరు. వారికి మా మిర్యాలగూడ కాంగ్రెస్ పార్టీ తరుపున ఘన నివాళులు అని అన్నారు. వారి స్ఫూర్తితో మేము అంతా ప్రజా సేవలు చేస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు బిఎల్‌ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

**మోత్కూర్ :** మోత్కూర్ మున్సిపల్ కేంద్రంలో ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ



ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు గుండగోని రామచంద్రు గౌడ్ ఆధ్వర్యంలో వైయస్ రాజశేఖరరెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఏపీఐడీసి మాజీ డైరెక్టర్ కంచర్ల యాదగిరిరెడ్డి మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలు అందించి అందరి గుండెల్లో చిరస్థాయి నేతగా వైయస్సార్ నిలిచిపోయారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు గుర్రం లక్ష్మీనర్సింహా రెడ్డి,మండల కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మలిపెద్ది మల్లారెడ్డి, యూత్ కాంగ్రెస్ జిల్లా మాజీ కార్యదర్శి మందుల సురేష్, యూత్ కాంగ్రెస్ మండల ఉపాధ్యక్షులు సుంకిశాల అనిల్,బాలెంల మధు ,గుండు శ్రీను, బయ్యని రాజు, పల్లపు సమ్మయ్య, అన్నెపు నర్సింహా,మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు ముద్దం జయశ్రీ, అన్నెపు పద్మ,పోలినేని స్వామి రాయుడు, సోషల్ మీడియా ఇంచార్జులు శేఖర చారి,బండెల రవి, పురుగుల యాదగిరి, సురేష్ చారి, ఉయ్యాల అంజయ్య, గొలుసుల దుర్గయ్య తదితరులు పాల్గొన్నారు.

*భువనగిరి జిల్లా బ్యూరో*



పట్టణ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రి దివంగత ప్రజా నాయకుడు డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా ఘనంగా నివాళులు. పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భాగంగా పిసిసి మెంబర్ తంగళ్ళపల్లి రవికుమార్, గ్రంథాల జిల్లా చైర్మన్ అవేస్ చిష్టి మాట్లాడుతూ వైయస్ రాజశేఖర్ రెడ్డి రాష్ట్రానికి ఎన్నో సేవలు చేశారని నిరుపేదలకు రైతులకు అండదండగా ఉంటూ ఎన్నో సంక్షేమ పథకాలను అందించాలని ఆరోగ్యశ్రీ గాని ఫీజు రీయంబర్స్మెంట్ గాని విద్యార్థులకు స్కాలర్షిప్ లు గాని మహిళలకు పావిలాకు వడ్డీ రుణాల గాని 108 అంబులెన్స్ 104 ఇలాంటి ఎన్నో సంక్షేమ పథకాలు అమలు చేసి దేశంలోనే గొప్ప నాయకుడిగా పేదల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయాడని ఆయన కాంగ్రెస్ పార్టీకి చేసిన సేవలు ఎప్పటికీ కాంగ్రెస్ పార్టీ మర్చిపోదని అలాగే మనమందరము వైఎస్ రాజశేఖర్ రెడ్డి ఆశయాలను సాధించడానికి కృషి చేస్తామని రేవంత్ రెడ్డి నాయకత్వంలో రాష్ట్ర ప్రభుత్వం ఎన్నో సంక్షేమ కార్యక్రమాలను తీసుకువచ్చి వైయస్ రాజశేఖర్ రెడ్డి అడుగుజాడల్లో నడుస్తుందని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కూర వెంకటేష్ ,మాజీ మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేష్ బర్రె జహంగీర్, కుక్క దూగు సోమయ్య ,ఎండి మజహర్, పిట్టల బాలరాజ్, ఇరపాక నరసింహ, ఎండి సలావుద్దీన్ ,గుర్రాల శ్రీనివాస్ ,ఎండి లైక్ అహ్మద్ కైరం కొండ వెంకటేష్, బోనగిరి రమణ, పెంట ప్రవీణ్ ,నరాల జంగయ్య, గ్యాస్ చిన్న ,తాడూరి నరసింహ ,ఎండి హమీద్, ఎండి జలీల్ ,ఉపేందర్, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలి



గుండాల, మేజర్‌న్యూస్ః కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో రైతులకు ఇచ్చిన హామీలను అమలు చేయాలని పలువురు బిజెపి నాయకులు రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బిజెపి రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు రాష్ట్ర ప్రభుత్వం రైతు సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ ఆధ్వర్యంలో నాయకులు ధర్నా నిర్వహించి తహసీల్దార్ హరికృష్ణకు వినతిపత్రం అందచేశారు. కార్యక్రమంలో బిజెపి జిల్లా కోశాధికారి గుజ్జ సోమనరసయ్య,బిజెపి మండల అధ్యక్షులు పింగళి విజయభాస్కర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు వెంపటి సురేష్, బుక్క చంద్రశేఖర్, ప్రధాన కార్యదర్శి కప్పరి నాగిరెడ్డి, జిల్లా కౌన్సిలర్ మెంబర్ చెడ నాగయ్య, బిజెవైఎం జిల్లా అధికార ప్రతినిధి మచ్చ వివాకర్ రెడ్డి, మాజీ ప్రధాన కార్యదర్శి నిమ్మల అవినాష్‌రెడ్డి, గంగాపురం రమేష్,బిజేవైఎం మాజీ జనరల్ సెక్రటరీ గొల్లపల్లి సురేష్,అంబాల శక్తి కేంద్రం ఇంచార్జి కిషోర్, మండల ఎగ్జిక్యూటీవ్ మెంబర్ రామచంద్రు, సీనియర్ నాయకులు యమగాని బాలయ్య పాల్గొన్నారు.

## సాయిబా దేవాలయంలో గురుపౌర్ణమికి ఏర్పాట్లు పూర్తి



హుజూర్‌నగర్‌రూరల్, మేజర్‌న్యూస్ ః ఈ నెల 10వ తేదీన సాయిబాబా దేవాలయంలో నిర్వహించే గురుపౌర్ణమి ఏర్పాట్లు పూర్తి చేసినట్లు షిరిడి సాయి సమాజం కార్యదర్శి ఓరుగంటి నాగేశ్వరరావు తెలిపారు.మంగళవారం షిరిడి సాయి సమాజం మందిరంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ గురుపౌర్ణమి సందర్భవగా సాయిబాబా దేవాలయం నందు సాయిబాబాకు పంచామృతాలతో అభిషకాలు, అన్నమయ్య భవజన మండలి వారిచే భ క్త భజన, గురుసత్కార కార్యక్రమం, సాయంత్రం గులాబీ, మల్లెపూలచే బాబాకు అర్చన కార్యక్రమం, రాత్రి భక్త బృందంచే పల్లకిసేవా కార్యక్రమం జరుగుతుందని ఆయన తెలిపారు.గురుపౌర్ణమి వేడుకల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి తీర్థప్రసాదాలు స్వీకరించి స్వామవారికి కృపకు పాత్రులు కావాలని ఆయన కోరారు. కార్యక్రమంలో షిరిడి సాయి సమాజం జాయింట్ సెక్రటరీ ఆకుల రాము, అర్చకులు జానకిరామశర్మ పాల్గొన్నారు.

## ఘనంగా వైఎస్ఆర్ జయంతి వేడుకలు

కనగల్,మేజర్‌న్యూస్ః మాజీ ముఖ్యమంత్రి వైఎస్ఆర్ జయంతి వేడుకలను మంగళశారం ఘనంగా నిర్వహించారు.కాంగ్రెస్,వైఎస్ఆర్ అభిమానులు కనగల్ క్రాస్ రోడ్డు వద్ద ఉన్న ఆయన విగ్రాహనికి పూలమాలలు వేసి నివాళులు



అర్పించారు.ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ నర్సింగు శ్రీనివాస్‌గౌడ్,మండల కాంగ్రెస్ పార్టీ అద్యక్షుడు గడ్డం అనూప్‌రెడ్డి మాట్లాడుతూ వైఎస్ఆర్ ప్రవేశపెట్టిన పథకాలను,ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో అభివృద్దిని వారు కొనియాడారు.అనంతరం మిఠాయిలను పంపిణీ చేసారు.కార్యక్రమంలో నర్సింగు మురళీధర్‌గౌడ్,నర్సింగు కృష్ణయ్య,గోలి నర్సిరెడ్డి,ఆర్టీఏ సభ్యులు రాజురెడ్డి,మందడి రాంచంద్రారెడ్డి,చంద్రశేఖర్‌రెడ్డి,మాజీ సర్పంచ్‌లు,యాదయ్య, ముత్తయ్య,బాబురావు,వెంకటేశ్వరావు,ఎంపీటీసీలు నాగరాజు,పోశమళ్ళ లింగయ్య, పగిడిపాటి సత్తయ్య,మండలి పరమేష్,హఫీజోద్దీన్,దీలీప్‌రెడ్డి, శ్రీనూ,సతీష్, రవి,రఫీ,యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

## లక్ష్యం

నాంపల్లి, మేజర్‌న్యూస్ ః పడుకున్నవాడు లేచి తిరిగి మళ్లీ పడుకోవడమే జీవితమని కొందరంటున్నారు. 'కలకానిది విలువైనది జీవితం' అన్నాడు.. శ్రీశ్రీ. జీవితం ప్రవాహం, జీవితం నది, జీవితం స్రవంతి. ప్రవాహం నిరంతరం కదులుతుంటుంది. కదలికలేని ప్రవాహం లేదు. నది నిరంతరం చలనంతో ఉంటుంది. అయినా చలించినట్టు కనబడదు. నిరంతరం కదులుతూ కదిలినట్టు కనిపించనిదే జీవితం అంటాడు దాశరథి రంగాచార్య. నది ప్రవాహం జీవనవేగాన్ని సంకేతిస్తున్నది. నీటి పరుగు చైతన్యాన్ని సూచిస్తున్నది. జీవిత ప్రవాహం ప్రచండ వేగంతో వెళ్లిపోతూ ఉంది. అందులో ఎవరెవరి సంస్కారాన్ని బట్టి వాళ్లు తమ సుఖం కోసం కొట్లాడుకుంటున్నారు అంటాడు అసమర్థుని జీవయాత్రలో గోపీచంద్. అసలు మనం సక్రమంగా జీవించలేకపోతున్నాం... జీవితంలో అనేకనేక అవకాశాలు మన ముందు కొస్తుంటాయి. అన్నీ ముఖ్యమనిపించినా ఎదురైన ప్రతి అవకాశం అందివుచ్చుకోలేము. అందుకే జీవితానికి ఒక లక్ష్యాన్ని నిర్దేశించుకొని దానికున్న అవకాశాలను పరిశీలించుకుని ముందుకు పోవాల్సి ఉంటుంది. నీటి ప్రవాహాన్ని ఆదర్శంగా తీసుకోవాలి. ప్రవాహానికి అడ్డువస్తే నీళ్లు అక్కడే ఆగిపోవు. కొత్తదారి వెతుక్కొని కొండల్లో జలపాతాలుగా రాళ్ల మధ్య పాయలుగా, ఇసుకమేటల్లో ఏర్లుగా ప్రయాణాన్ని సాగిస్తాయి. విద్యార్థి అయితే తాను ఏ వృాఎత్తిలో స్థిరపడదలచుకున్నాడో లక్ష్యాన్ని నిర్ణయించుకోవాలి. అందుకనుగుణమైన కోర్సునే ఎంచుకోవాలి. ఊహల్లో విహరించకుండా వ్యూహంతో చదివితే లక్ష్యం సిద్ధిస్తుంది. ఎక్కడో మారుమూల ప్రాంతంలో పేదరికంతో పోరాడుతూ... గోపాలకృాఎష్ణ ఐఏఎస్ లక్ష్యంగా నిర్దేశించుకుని విజయం సాధించిన అనుభవం మన కండ్లముందే కనబడుతున్నది. "ఒక నదిని దాటడం నీ లక్ష్యమైతే.. అందుకు నావగాని, వంతెన గాని లేకుండా నదిని దాటడం సాధ్యం కాదు" అన్నాడు మావో. అంటే లక్ష్యం మంచిదైనా దాన్ని చేరుకోవడానికి నిర్ణయించుకునే సాధనాలపైన జయపజయాలు ఆధారపడి ఉంటాయి. ఏ లక్ష్య సాధనకైనా క్రమశిక్షణ అవసరం. వ్యక్తిగత లక్ష్యాలతో లాభనష్టాలూ కష్టసుఖాలు ఆయా వ్యక్తుల వరకే పరిమితం అవుతాయి. అదే మన సమాజానికి బాధ్యత వహించినప్పుడు సమిష్టి లక్ష్యంగా మారుతుంది. తప్పుడు లక్ష్యాల వల్ల మనమే కదా నష్టపోయేది అనుకుంటే కుదరదు. దాని ప్రభావం మొత్తం సమాజంపైనా ఉంటుంది. లక్ష్యాలు ఉన్నతమైనవైతే సాధనఎలాంటివైనా పరవాలేదా? శంకరాచార్యుడు జీవాత్మ – బ్రహ్మాత్మల ఏకత్వాన్ని తెలుసుకోవడమే లక్ష్యం అన్నాడు. ఇందుకు జ్ఞాన సంపాదన మార్గమన్నాడు. వీరు వాస్తవ జీవితంతో సంబంధం లేని లక్ష్యాన్ని ఎంచుకున్నారు.

కమ్యూనిస్టుల దృాఎష్టిలో జీవిత లక్ష్యం మానవజాతి సుఖసంపదలతో జీవించడం. భౌతికంగానూ, సాంస్కృాఎతికంగానూ అంతకంతకు ఉన్నత శిఖరాలకు అందుకోవడం. ప్రతి మానవుడు తోటి వారితో కలిసి మానసిక శక్తులను అభివృాఎద్ధి చేసుకోవడానికి అంతకంటే ఎక్కువ స్వేచ్ఛ సంపాదించడం. పరాయి పాలనకు స్వస్తిపలికి స్వాతంత్ర్యం సాధించుకునేందుకు భారత ప్రజలు శత సంవత్సరాలు పోరుసల్పారు. ఈ వందేండ్ల స్వాతంత్ర్య పోరాటం మన లక్ష్యంగా ఉన్నది. లక్ష్యం మహోన్నతమైనదని అందరూ అంగీకరించారు. ఏకాభిప్రాయానికి వచ్చారు. కానీ సాధన మార్గం విషయంలో ఏకాభిప్రాయం కుదరకపోవచ్చు. అహింసను జీవిత లక్ష్యంగా పెట్టుకున్న గాంధీ మహాత్ముడే పిరికితనంతో బానిస జీవితం గడపడం కన్న దౌర్జన్యంతో శత్రువును ప్రతిఘటించడం మంచిదన్నాడు. ఉరితీయబడ్డ భగత్‌సింగ్ దేశభక్తిని పొగుడుతూనే అతడు ఎంచుకున్న మార్గం సరైనది కాదంటూ గాంధీజీ పెట్టిన తీర్మానం కాంగ్రెస్‌లో వీగిపోయింది. ఆ కాలంలో దేశం కోసం పోరాడి అమరులైన వారందరు వీరులుగా కీర్తింపబడ్డారు. స్వాతంత్ర్యం సిద్ధించింది. అప్పుడు ఏంచేయాలి అనే ప్రశ్న ముందుకు వచ్చింది. ఒక సమస్యను పరిష్కరిస్తే ఆ సమస్య పరిష్కారంలో మరొక సమస్య పుట్టుకొస్తుంది. ఒక గమ్యాన్ని చేరుకొని అక్కడే ఆగిపోవడం కాదు. ఎప్పటికప్పుడు సమస్త అవకాశాలను వినియోగించుకుంటూ నూతన లక్ష్యాలను చేరుకోవటం. విజయాల మీద విజయాలు సాధిస్తూ కొనసాగించే అనంతయాత్ర, అట్టి యాత్రలో ప్రతిలక్ష్యం ఒక మజిలీ, మరొక లక్ష్యాన్ని సాధించడానికి అదొక ప్రారంభం. నూతన లక్ష్యాలను నిర్దేశించుకునేటప్పుడు మన మార్గం, గమ్యాన్ని బట్టీ పరిస్థితులను బట్టీ కూడా ఉంటుంది. గమ్యాన్ని మరచిపోతే కోరిన లక్ష్యం కాక విరుద్ధమైన ఫలితాలు వస్తాయి. భారత రాజ్యాంగంలో సోషలిజం లక్ష్యంగా ప్రకటించారు. దాన్ని సాధించాలంటే పెట్టుబడిదారీ పద్ధతులు ఎన్నటికీ పనికిరావు. నెరవేరని లక్ష్యాలు పెట్టుకుంటే ఎవరైనా కొంత కాలానికి గందరగోళంలో పడిపోతారు.

# ఘనంగా వైఎస్ఆర్ జయంతి





కోదాడ, మేజర్‌న్యూస్ : డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జనహృదయనేత అని అని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంధాలయ చైర్మన్ వంగవీటి రామారావులు అన్నారు. మంగళవారం వైయస్సార్ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్నఆయన విగ్రహాలకు కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా వైఎస్ రాజశేఖర్ రెడ్డి పేదల కొరకు అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి వారి గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయారని ఈ సందర్భంగా వారు చేసిన సేవలను కొనియాడారు. ఆయన ఆశయాల సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ పారా సీతయ్య, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, సిహెచ్ శ్రీనివాసరావు, కాంపాటి శ్రీను, శ్రీధర్,గంధం యాదగిరి, కట్టే బోయిన శ్రీను, సుశీల రాజు, పెండెం వెంకటేశ్వర్లు, కుడుముల లక్ష్మీనారాయణ, గుండెల సూర్యనారాయణ, పాలూరి సత్యనారాయణ, డేగ శ్రీధర్, బాగ్దాద్, భాజాన్, అలీ భాయ్, ఖాజా గౌడ్, సైదిబాబు, ఖలీల్, మునీర్, నాగేందర్ రెడ్డి, దావల్,ముస్తఫా, శోభన్, తదితరులు పాల్గొన్నారు.

**ఎర్నేని బాబు ఆధ్వర్యంలో**

దివంగత మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి పేద ప్రజల గుండెల్లో నేటికీ చిరస్థాయిగా నిలిచిపోయారని కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఎర్నేని బాబు అన్నారు. మంగళవారం వైయస్సార్ జయంతి సందర్భంగా కోదాడ పట్టణంలోని ప్రధాన రహదారిపై ఉన్న ఆయన విగ్రహానికి కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో చందు నాగేశ్వరరావు, నెమ్మాది ప్రకాష్ బాబు, దేవమణి, రావెళ్ల కృష్ణారావు, గంధం పాండు తదితరులు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** దివంగత ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్



రెడ్డి 76వ జయంతి వేడుకలను యాదగిరిగుట్టలో ఘనంగా నిర్వహించారు. వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు వడ్లోజు వెంకటేష్ ఆధ్వర్యంలో జయంతి వేడుకలను పెద్ద ఎత్తున జరిపారు. ఈ సందర్భంగా మంగళవారం పట్టణంలోని వైకుంఠ ద్వారం వద్ద వైయస్సార్ చిత్రపటం వద్ద కేకులు కట్ చేసి, పేదలకు పెద్ద ఎత్తున అన్నదానం నిర్వహించారు. అంతకుముందు యాదగిరిగుట్ట శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించి స్వామివారికి కల్యాణ వేడుకను జరిపించారు. అనంతరం స్థానికంగా వృద్ధాశ్రమంలో వృద్ధులకు పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వడ్లోజి వెంకటేష్ మాట్లాడుతూ దివంగత మహానేత వైయస్సార్ కృషి వల్లనే రెండు తెలుగు రాష్ట్రాలు సుభిక్షంగా ఉన్నాయని అన్నారు. ఆయన చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలు ఇప్పటికీ రెండు తెలుగు రాష్ట్రాల్లో కొనసాగుతున్నాయని అన్నారు. ఆయన వారసునిగా వైయస్ జగన్మోహన్ రెడ్డి నాయకత్వం రెండు తెలుగు రాష్ట్రాలకు అవసరమని అన్నారు. వైయస్సార్ ఆశయాలను కొనసాగించేందుకు తాము కంకణ బద్ధులమై ముందుకు సాగుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు జీవన్ గౌడ్, మొలుగు రాములు, కరకాల రమేష్, ఏం. సుబ్బు, జహంగీర్ తదితరులు పాల్గొన్నారు.

**హుజూర్‌నగర్ రూరల్ :** ప్రజా సంక్షేమమే లక్ష్యంగా ప్రభుత్వం నడవాలని అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల గుండెల్లో దేవుడు స్థానం సంపాదించుకున్న మహానేత, స్వర్గీయ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ సిఎం వైయస్ రాజశేఖర్‌రెడ్డి అని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు తన్నీరు మల్లిఖార్జున్‌రావు అన్నారు. మంగళవారం పట్టణంలోని ఇందిరాభవన్‌లో వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మల్లిఖార్జున్‌తో పాటు పలువురు కాంగ్రెస్ నాయకులు రాజశేఖర్‌రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం మల్లిఖార్జున్‌రావు మాట్లాడుతూ రాష్ట్రాన్ని సంక్షేమ యుగానికి తీసుకెళ్లిన మహానేత,అభివృద్ధికి దిశానిర్దేశం చేసిన నాయకుడు,రైతు బాంధవుడిగా,ప్రజల



ఆశయ నాయకుడిగా, చిరస్మరణీయుడు వైయస్ రాజశేఖర్‌రెడ్డి అన్నారు.ప్రస్తుత కాంగ్రెస్‌ప్రభుత్వం వైయస్ఆర్ ఆశయాలను కొనసాగిస్తూ వారి అడుగుజాడల్లో ప్రజాపాలన సాగిస్తుందన్నారు. కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ దొంతగాని శ్రీనివాస్‌గౌడ్, ఉపేందర్, యోహాన్, నాగేశ్వరరావు, అజీజ్‌పాషా, సత్యనారాయణ, సుబ్బరాజు, ముక్కంటి, రామరాజు, శివ,రాములు,రాజానాయక్ , వెంకన్న గౌడ్, సైదులునాయక్, రవినాయక్, అమర్‌నాథ్‌రెడ్డి, వీరయ్య, అనితరెడ్డి, పుల్లయ్య, క్రాంతి,అనీఫ్,జ్ఞానయ్య,దిల్,సైదులు,రాము, రవీందర్ పాల్గొన్నారు.

**మునుగోడు :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి వర్యులు డాక్టర్ వైయస్



రాజశేఖర్ రెడ్డి సేవలు మరువలేనివి అని చండూరు మార్కెట్ కమిటీ చైర్మన్ దోటి నారాయణ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తాలో డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన డాక్టర్ వైఎస్ఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించినారు. అనంతరం ఆయన రాజీవ్ ఆరోగ్యశ్రీ,,రుణమాఫీ,ఉచిత విద్యుతు పథకాలను ప్రవేశ పెట్టి ప్రతి పేదవాడి గుండెలో నిలిచారన్నారు. ఈ కార్యక్రమం లో ఓబీసీ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి బూడిద లింగయ్య యాదవ్,చండూరు మార్కెట్ కమిటీ డైరెక్టర్ కుంభం చెన్నారెడ్డి,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు భీమనపల్లి సైదులు,మునుగోడు కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఆరేళ్ల సైదులు,మాజీ సర్పంచ్ మిర్యాల వెంకటేశ్వర్లు, పాక్స్ డైరెక్టర్ మేకల మల్లయ్య,మాజీ ఎంపిటిసి సభ్యులు పందుల భాస్కర్, మండల నాయకులు పాల్వాయి గోవర్ధన్ రెడ్డి,పాలకూరి యాదయ్య, తాటి కొండ సైదులు, నక్రికంటి యాదయ్య పందుల సంపత్,పందుల ఉదయ్, దండు లింగస్వామి,దుబ్బ రవి,బుడిగపాక యేసు పాల్గొన్నారు.

**యాదగిరిగుట్ట :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి



జయంతి సందర్భంగా హైదరాబాద్ లోని బంజారాహిల్స్ మినిస్టర్ క్వార్టర్స్ లో లితెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య వైయస్ రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఆలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు. అభివృద్ధి సంక్షేమం రెండింటిని సమన్వయ పరుచుకుంటూ పరిపాలన సాగించి ప్రభుత్వమంటే ఇలా ఉండాలి అనేలా చేసిన ఆ మహానేత, మహనీయుని ఆశయాలు సాధించాలని ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య అన్నారు.

**మునగాల :** మునగాల మండల కేంద్రంలో పద్మావతి మహిళా పార్కులో ఉన్న స్వర్గీయ మాజీ సీఎం జననేత వైయస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా దివంగత నేత స్వర్గీయ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి మంగళవారం పూలమాలలు వేసి మండల పార్టీ అధ్యక్షులు కొప్పుల జైపాల్ రెడ్డి ఘనంగా నివాళులర్పించారు, ఈ సందర్భంగా మాట్లాడుతూ 76వ జయంతి వైఎస్ రాజశేఖర్ రెడ్డి జయంతి సందర్భంగా 2004లో రాష్ట్రంలో కేంద్రంలో కాంగ్రెస్ని అధికారులకు తెచ్చిన మహానేత వైఎస్ఆర్ అని 108, 104 ఆరోగ్యశ్రీ ఫీజు రీయంబర్స్ తెచ్చిన నేత అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు ఈధరావు, మార్కెట్



కమిటీ డైరెక్టర్ కోటయ్య మాజీ సర్పంచులు శంకర్ చింతకాయల ఉపేందర్ కాంగ్రెస్ నాయకులు ఎండి రషీద్ మండవ శ్రీనివాస్ గౌడ్, కాసర్ల వెంకట్, చింతకాయల నాగరాజు, సెట్టిగిరి మండవ శ్రీను, గుండు నాగేష్, పసుపులేటి గోపి, వహీద్, అక్కినపల్లి రవి, చక్క కిషోర్, నరేష్, మహేష్, రాంబాబు, సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

**హాలియా :** హాలియా పట్టణంలో అనుముల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు



కుందూరు వెంకట్ రెడ్డి ఆధ్వర్యంలో వైఎస్ఆర్ 76వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వైయస్సార్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ సలహాదారు పిల్లి ఆంజనేయులు, మాజి ఉప సర్పంచ్ పాంపాటి శ్రీనివాస్, మైనార్టీ నియోజకవర్గ అధ్యక్షుడు మజహార్ మొయినుద్దీన్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ గొర్ల ఈదయ్య, నియోజకవర్గ ఐ.ఎన్.టి.యు.సి అధ్యక్షులు షేక్ అన్వరుద్దీన్, నకిరేకంటి సైదులు, సంద్ర వెంకటయ్య, మేకల నాగిరెడ్డి, వద్దిరెడ్డి రవీందర్ రెడ్డి పాల్గొన్నారు.

**నల్లగొండ రూరల్ :** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి దివంగత నేత



వైయస్ రాజశేఖర్ రెడ్డి 76వ జయంతి వేడుకలను మంగళవారం నల్లగొండ పట్టణంలోని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి క్యాంపు కార్యాలయంలో ఆ పార్టీ శ్రేణులు రాజశేఖర్ రెడ్డి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నల్గొండ పట్టణ అధ్యక్షులు గుమ్మల మోహన్ రెడ్డి మాట్లాడుతూ పేద ప్రజల సంక్షేమం కోసం ఎన్నో పథకాలను అమలు చేసిన మహనీయుడు వైయస్ రాజశేఖర్ రెడ్డి అని కొనియాడారు. వైయస్ ఆశయ సాధన కోసం కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో నల్గొండ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ అబ్బగోని రమేష్ గౌడ్ మార్కెట్ కమిటీ చైర్మన్ జూపూడి రమేష్, మాజీ జెడ్పిటిసి వంగూరు లక్ష్మయ్య, మాజీ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీ నాయకులు సుభాష్ యాదవ్ జూలకంటి శ్రీనివాస్ బొజ్జ శంకర్ కత్తుల కోటి వజ్రా రమేష్ యాదవ్ నాగేశ్వరరావు ఇంతియాజ్ గంగుల సైదులు పిల్లి రమేష్ యాదవ్ పిల్లి యాదగిరి యాదవ్ పెండెం రత్నమాల పాండు ఉప్పు నూతల వెంకన్న యాదవ్ గౌడ్ మామిడి కార్తీక్ కాళీ నాగరాజు పెరిక అంజయ్య చింతపల్లి గోపాల్ పరికి హరిప్రసాద్ అనిల్ దాసరి విజయ్ తదితరులు పాల్గొన్నారు.

**భూధాన్‌పోచంపల్లి :** మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ డా .వైఎస్ రాజశేఖర్ రెడ్డి



జయంతిని మంగళవారం భూదాన్‌పోచంపల్లి పురపాలక కేంద్రంలోని నేతాజీ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు తడక వెంకటేష్, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు భారత లవకుమార్, మాజీ ఎంపీటీసీ కొట్టం కరుణాకర్ రెడ్డి, మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు గ్యార సందీప్, కీర్తి సంజూ, నల్ల నగేష్, కొమ్ము లక్ష్మణ్, ఎజాస్, నవీన్, అరుణ్, శ్రీకాంత్, మహేష్ యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# నేడు జరుగనున్న దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలి

భువనగిరి జిల్లా బ్యూరో



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ ఆధ్వర్యంలో భువనగిరి పట్టణంలో బైక్ ర్యాలీ పార్టీ కార్యాలయం నుండి ప్రారంభమై గంజు పాత బస్టాండ్ మీదుగా అంబేద్కర్ విగ్రహం వరకు ర్యాలీ కొనసాగింది .ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ఏశాల అశోక్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలకు నిరసనగా దేశవ్యాప్తంగా జరిగే సార్వత్రిక సమ్మెను అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని కోరినారు .ముఖ్యంగా కార్మిక వర్గానికి చెందిన 4 లేబర్ కోడ్లను రద్దు చేయాల్సిన అవసరం ఉన్నదని దీని రద్దుకై దీర్ఘకాలిక పోరాటం కొనసాగించాల్సిన అవసరం ఉన్నదని అన్నారు .ఈ బైక్ ర్యాలీలో సిపిఐ భువనగిరి మండల పట్టణ కార్యదర్శులు దాసరి లక్ష్మయ్య, పుట్ట రమేష్ సిపిఐ నాయకులు చింతల పెంటయ్య, కోట శంకర్, బద్దం వెంకటరెడ్డి, సత్తయ్య, కూరాకుల అబ్బులు, సత్యనారాయణ, రెడ్యా నాయక్ పాల్గొన్నారు.

**నల్గొండ :** కేంద్రంలో మోడీ ప్రభుత్వం అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక




విధానాలను నిరసిస్తూ ఈ నెల 9వ తేదీన పది కార్మిక సంఘాలు 17డిమాండ్స్‌తో చేపట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో అన్ని వర్గాల ప్రజలు పాల్గొని విజయవంతం చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు పల్లా వెంకటరెడ్డి పిలుపునిచ్చారు. దేశవ్యాప్త సమ్మెకు సిపిఐ సంపూర్ణ మద్దతును ప్రకటించారు. సిపిఐ నల్లగొండ జిల్లా కార్య వర్గ సమావేశం స్థానిక మగ్దూమ్ భవనంలో మంగళవారం జరిగింది. ఈ సమావేశానికి పల్లా వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం మూడవసారి అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మికులు, రైతుల పైన దాడి తీవ్రతరం చేసిందని, కార్మికులు ఎన్నో పోరా టాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను రద్దుచేసి నాలుగు లేబర్ కోడ్‌లుగా తీసుకువచ్చి పెట్టుబడిదారులకు కొమ్ము కాస్తూ కార్మిక వర్గానికి తీవ్రమైన అన్యాయానికి గురి చేస్తుందని ఆరో పించారు. కార్మికులు చేపట్టిన సమ్మెతోనైనా కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని డిమాండ్ చేశారు సిపిఐ జిల్లా కార్యదర్శి, ఎమ్మెల్సీ నెల్లికంటి సత్యం మాట్లాడుతూ నల్లగొండ జిల్లాలో సిపిఐ గ్రామ, మండల మహాసభలు విజయ వంతంగా పూర్తి చేసుకొని ఈనెల 15వ తేదీ మంగళవారం దేవరకొండ పట్టణంలో నల్లగొండ 23వ జిల్లా మహాసభ జరుపుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ మహాసభలో జిల్లా సమగ్ర అభివృద్ధి, సంస్థగతంగా పార్టీని బలోపేతం చేసుకోవడంతోపాటు ప్రజా ఉద్యమాలపై సుదీర్ఘంగా చర్చించి భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం జరుగుతుందని తెలిపారు. జిల్లాలో ఇప్పటికే పెండింగ్ సాగునీటి ప్రాజెక్టులను పూర్తి చేయాలని సిపిఐ అనేక సార్లు ఉద్యమాలు, పోరాటాలు నిర్వహించడం జరిగిందన్నారు. గత పాలకులు చేసిన నిర్లక్ష్యం వల్లనే సాగునీటి ప్రాజెక్టులు పూర్తి కాలేదని ప్రస్తుతం కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి చేయడం కోసం పనులు ప్రారంభించిందని అట్టే పనులను యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని కోరారు. అదేవిదంగా రాష్ట్రలో రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో సిపిఐ అభ్యర్థులు అధిక స్థానాలు గెలుపొందేందుకు పార్టీ నాయకులు కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పల్లా నరసింహారెడ్డి, జిల్లా సహాయ కార్యదర్శిలు పల్లా దేవేందర్ రెడ్డి, లోడింగి శ్రవణ్ కుమార్, కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, ఆర్.అంజ చారి, బొడ్డుపల్లి వెంకట రమణ, బంటు వెంకటేశ్వర్లు, తిరుపారు వెంకటేశ్వర్లు, ఉజ్జిని యాదగిరిరావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సహాయం చేసి

# మానవత్వం చాటుకున్న వెదిరె బ్రదర్స్



మునుగోడు, మేజర్‌న్యూస్ : మండలంలోని కొంపల్లి గ్రామానికి చెందిన బోయపర్తి బాలయ్య తండ్రి చిన మైసయ్య మంగళవారం అనారోగ్య కారణంతో మృతి చెందారు.విషయం తెలుసుకున్న వేదిరే పూలమ్మ ఫౌండేషన్ సభ్యులు వేదిరే విజయేందర్ రెడ్డి బోయపర్తి బాలయ్య పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించినారు.అనంతరం కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపి పరామర్శించి మనోధైర్యం కల్పించారు. మీకు ఎలాంటి కష్టం వచ్చిన తోడుగా మేము ఉన్నాము అంటూ భరోసా కల్పించారు. తమ వంతుగా 10,000/-రూపాయల ఆర్థిక సహాయంను వెదిరె పూలమ్మ ఫౌండేషన్ తరుపున బాలయ్య కుటుంబ సభ్యులకు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి స్వామి, డోకూరి వేణుగోపాల్ రెడ్డి, బోయపర్తి లింగయ్య, జీడిమడ్ల మల్లయ్య, నాంపల్లి క్రిష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

# భోజనంలో నాణ్యత లేకుంటే కఠిన చర్యలు

## - మండల ప్రత్యేక అధికారి కే.వెంకయ్య



మునుగోడు, మేజర్‌న్యూస్ : బీసీ గురుకులం విద్యార్థులకు అందించే భోజనంలో నాణ్యత లేకుంటే కఠిన చర్యలు తీసుకుంటాం అని మండల ప్రత్యేక అధికారి మరియు జిల్లా పంచాయతీ అధికారి కే.వెంకయ్య హెచ్చరించారు.మంగళవారం మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ జ్యోతిబాపూలే తెలంగాణ వెనుకబడిన తరగతుల సంక్షేమ గురుకుల పాఠశాలను ఆకస్మికంగా సందర్శించినారు. మధ్యాహ్న భోజన సమయంలో విద్యార్థులకు భోజన వసతి పరిశుభ్రంగా ఉన్నదా మెనూ ప్రకారం అందిస్తున్నారా అని అడిగి తేలుకున్నారు. విద్యార్థులు చెప్పిన విషయాలను విని సంతృప్తి వ్యక్తం చేసినారు. ఆయన వెంట మండల పరిషత్ అభివృద్ధి అధికారి మేకల విజయభాస్కర్, మండల పంచాయతీ అధికారి కె.స్వరూపారాణి, మండల విద్యాధికారి కె.నరసింహ, బీసి గురుకులం బాలికలు ప్రిన్సిపాల్ కే.సంధ్యారాణి, మునుగోడు మేజర్ గ్రామ పంచాయతీ కార్యదర్శి పి.రాజశేఖర్ రెడ్డి సిబ్బంది పాల్గొన్నారు.

# ఇంటి స్థలాలు సాధించేవరకు పోరాటం ఆగదు

## - సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు జహంగీర్

భువనగిరి జిల్లా బ్యూరో

భువనగిరి పట్టణంలోని సర్వే నెంబర్ 700లో 25 సంవత్సరంలో నిరుపేదలందరికీ 125 మందిని ఎంపిక చేసి వాళ్ళందరికీ పట్టా సర్టిఫికెట్ ఇచ్చారు.ఇప్పటికే 20 సంవత్సరాలు అయింది అనేక సందర్భాల్లో పేదలు ఆందోళనలు, పోరాటం చేసినారు. ఆ భూమిని చదును చేస్తాం అని చెప్పారు కానీ ఇంతవరకు స్థలాలు



ఇవ్వలేదు .అందుకే సిపిఎం పార్టీ పట్టణ కమిటీ ఆధ్వర్యంలో అందరు కూడా పేదలందరు కూడా పట్టా సర్టిఫికెట్లు ఉన్నవాళ్లు గుడిసెలు వేసుకున్నారా, అలాగే పేదవాళ్లు ఇంటి జాగా లేనివారు వాళ్ళందరూ కూడా వచ్చి ఇక్కడ గుడిసెలు వేసుకున్నారు అయితే ఈ సందర్భంగా తాసిల్దార్ వచ్చారు. పోలీసు యంత్రాంగం వచ్చింది. స్థలాలు సాధించేంత వరకు మేము గుడిసెలోనే ఉంటామని చెప్పారు. సాయంత్రం ఐదు గంటలకు చర్చలకు రండి అని చెప్పడం జరిగింది ఇంట్లో ఇళ్ల స్థలాలు పేదల యొక్క హక్కు కుటుంబ అవసరాలు పెరుగుతున్నాయి పేదల కుటుంబాలు 20 సంవత్సరాలకు పట్టా సర్టిఫికెట్ ఇస్తే ఇప్పటివరకు ఒక్కొక్క ఇంట్లో ఇద్దరు ముగ్గురు కిరాయి ఉన్నటువంటి పరిస్థితులు చాలామంది ఆవేదన ఉంది. మా కుటుంబంలో చనిపోయిన కూడా కిరాయి ఇళ్లల్లో ఉంచట్లేదు అని అన్నారు. చాలా తీవ్రమైన ఆవేదనకు గురవుతున్నారు. అందుకే స్థానిక ఎమ్మెల్యే కూడా ఈ విషయంలో చొరవ తీసుకుని ఇంటి స్థలాలు ఇప్పించాలి ఇక్కడ పేదలందరికీ ఇంటి స్థలాలు వచ్చే విధంగా ఎమ్మెల్యే తగిన ప్రయత్నం చేయాలి అలాగే జిల్లా కలెక్టర్ కూడా ఈ స్థలా న్ని సందర్శించాల్సింది మీ విజ్ఞప్తి చేస్తున్నాం. న్యాయమైనటువంటి విషయంలో మీరందరూ కూడా ప్రభుత్వ సహకరించాలి లేదనుకుంటే సిపిఎం పార్టీ పోరాటాలు కొనసాగిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు బట్టుపల్లి అనురాధ పట్టణ కార్యదర్శి మాయ కృష్ణ కల్లూరి నాగమణి, నాయకులు బర్ల వెంకటేష్ వల్దాసు అంజయ్య, కొత్త లక్ష్మయ్య, కొత్త లలిత, దొడ్డి శంకర్, కలమ్మ అరుణ వరలక్ష్మి మంజుల, లింగంసుజాత, వడ్డెబోయిన వెంకటేష్ ఈర్ల రాహుల్ కలమ్మ పాల్గొన్నారు.

# విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలి

## ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి, ఉప్పుల శాంతికుమార్




మోత్కూర్, మేజర్‌న్యూస్ : మోత్కూరులో విద్యా వ్యాపారం చేస్తున్న ప్రైవేటు విద్యాసంస్థల పై చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ డిమాండ్ చేశారు. మంగళవారం ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజుల దోపిడీని నియంత్రించాలని, నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్న పాఠశాలపై చర్య తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ జిల్లా సమితి ఆధ్వర్యంలో స్థానిక ఎంఈఓకు వినతి పత్రం అందచేశారు. ఈ సందర్భంగా శాంతి కుమార్ మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలో అధిక ఫీజుల దోపిడీని అరికట్టాలని, విద్యాశాఖ నిబంధనలు పట్టించుకోకుండా, అనుమతి లేకుండా పాఠశాల నిర్వహణ చేస్తూ ఇష్టానుసారంగా వ్యవహరిస్తు పాఠ్యపుస్తకాలు అమ్ముతున్న శ్రీ చైతన్య పాఠశాల పై చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రైవేట్ విద్యా సంస్థలలో ఎట్లాంటి అనుమతులు లేకుండా పాఠ్య, నోటు పుస్తకాలు, పెన్నులు, షూ, టై వంటివి అక్రమంగా అమ్ముతూ లాభార్జన ధ్యేయంగా నడిపిస్తున్నారని అని ఆరోపించారు. జీవో 1,10,92,42లను ఉల్లంఘించి జిల్లాలో ఇష్టానుసారంగా ఫీజులు పెంచి, పెంచిన ఫీజులను నోటీస్ బోర్డ్‌లో పెట్టకుండా, స్మార్ట్ పేర్లను జోడిస్తూ, గ్రౌండ్, నిబంధనలకు అనుగుణంగా విశాలమైన తరగతి గదులు లేకుండా నడిపిస్తున్నారని విద్యాశాఖ అధికారులు పట్టించుకోక పోవడం విడ్డూరంగా ఉందని అన్నారు. జిల్లాలో కార్పొరేట్, ప్రైవేట్ పాఠశాలలు తమ ఇష్టానుసారంగా వ్యవస్థను నడుపుతున్నాయని, ఇది విద్యను వ్యాపారంగా మలచే దిశగా తీసుకెళుతోందని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే అధికారులు మొద్దు నిద్ర వదిలి విద్యా వ్యాపారం చేస్తున్న పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో ఏఐఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యా శాఖ అధికారుల కార్యాలయాలను ముట్టడిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ మండల కార్యదర్శి రాంపాక చందు, నాయకులు చిప్పలపల్లి చరణ్, ఇటికాల ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# మచ్చలేని మా ఉత్తమ్, పద్మావతిల పై ఆరోపణ చేస్తే ఊరికిచ్చి కొడదాం

**- 18 నెలలో 2000 కోట్లతో అభివృద్ధి పనులు జరుగుతున్నాయి కనపడటం లేదా**

**- పదవి పోయేసరికి పిచ్చి లేసింది మల్లయ్యకి**

**- భూకబ్జాలు, ఇండ్ల కబ్జాలు మట్టి, గంజాయి, ఇసుక మాఫియా కు ముఠా నాయకుడు మల్లయ్య.**





కోదాడ, మేజర్‌న్యూస్ : రాష్ట్రంలోని మచ్చలేని నాయకులుగా, నీతి నిజాయితీకి మారు పేరుగా నిలిచి హుజూర్నగర్, కోదాడ నియోజకవర్గాల అభివృద్ధి గేయంగా పనిచేస్తున్న మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి, కోదాడ ఎమ్మెల్యే పద్మావతి రెడ్డిలపై టిఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ చేసిన వ్యాఖ్యల పట్ల కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పిసిసి డెలికేట్ మెంబర్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, మాజీ సర్పంచ్ పారా సీతయ్యలు మంగళవారం పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో కలిసి ఏర్పాటు చేసిన సమావేశంలో తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా సీనియర్ నాయకులు చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి మాట్లాడుతూ కోదాడ నియోజకవర్గంలో మట్టి వ్యాపారులు స్వేచ్ఛగా తోలుకుంటున్నారని ప్రజలకు ఎక్కడ ఇండ్ల కోసం మట్టి ఇసుక ఇబ్బంది కలగడం లేదని, ఆ వ్యాపారాలలో ఒక్క కాంగ్రెస్ కార్యకర్తకు కూడా జోక్యం లేదని అన్నారు. గతంలో అప్పటి ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్ ఎంపీపీ కవితా రెడ్డిలు డిమాండ్ చేసి వ్యాపార దగ్గర డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ప్రజలు నిన్ను మర్చిపోయారు నీ పని నువ్వు చేసుకో అంతేకానీ మచ్చలేని మా నాయకుల పై అసత్య ఆరోపణలు చేస్తే మా కార్యకర్తలు తగిన బుద్ధి చెబుతారని హెచ్చరించారు. కాచుకో రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో ఎవరు బలం ఏంటో ప్రజలు నిర్ణయిస్తారని, అప్పటికైనా నియోజకవర్గం వదిలి వెళ్తావా అని ప్రశ్నించారు. జిల్లా గ్రంథాలయ చైర్మన్ వంగవీటి రామారావు మాట్లాడుతూ మా పార్టీలో ఒక్క కార్యకర్త అయిన మట్టి ఇసుక వ్యాపారాలు చేస్తున్నట్లు దమ్ముంటే నిరూపించాలన్నారు. పదవి పోయేసరికి పిచ్చి లేసి మాట్లాడుతున్నాడని మల్లయ్యను ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో పేదలంతా ఐదువేలతో కడుపునిండా తింటున్న సన్న బియ్యం ఆలోచన మా నాయకుడు ఉత్తమ్ దేనిని అన్నారు. కార్యకర్తలకు ఏవైనా ఇబ్బంది ఉంటే మంత్రి ఎమ్మెల్యే ప్రభుత్వపరంగాని పార్టీ పరంగానే ఆదుకుంటున్నారే కానీ అడ్డగోలుగా వ్యాపారాలను ప్రోత్సహించారని అది వారి సంస్కృతి కాదని తెలుసుకోవాలని హితవు చెప్పారు. డిసిసిబి మాజీ చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు మాట్లాడుతూ ప్రజలు చాచి నేలకు కొట్టిన మల్లయ్య కు బుద్ధి రాలేదని, అన్ని వ్యాపారుల మాఫియా మాఫియాతో అంట కాగి తిరిగింది నువ్వు కాదా అని ప్రశ్నించారు. భూకబ్జాలు ఇండ్ల కబ్జాలు,మట్టి, గంజాయి, ఇసుక వ్యాపారాలు చేసింది నువ్వు కదా అని ప్రశ్నించారు. మీ వల్ల ప్రజలు ఇబ్బందులు పడబట్టే రాజకీయాలకు పనికిరావు అని ఘోరంగా ఓడించారన్నారు. ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా సంఘవిద్రోహ శక్తిగా పనిచేసిన నువ్వు మంచి పనులు చేస్తున్న వ్యక్తుల పై ఆరోపణలు చేస్తే ప్రజల అసహ్యించుకుంటారని అన్నారు. కేటీఆర్,హరీష్ రావు, కవితల కు 10 సంవత్సరాలలో గుర్తురాని బీసీలు,మహిళల సమస్యలు ఇప్పుడు గుర్తుకొస్తున్నాయని విమర్శించారు. మాజీ సర్పంచ్ పారా సీతయ్య మాట్లాడుతూ ఐదు సంవత్స రాలలో నువ్వు చేసిన అక్రమ వ్యాపారాల గురించి మా నాయకులపై ఆరోపణలు చేస్తే సహించేది లేదన్నారు. కమిటీ మెంటు ఉన్న నాయకుల నాయకత్వంలో పనిచేస్తున్నామని, అది మా అదృష్టం అని, అలాంటి వారిపై ఆరోపణలు చేస్తే మచ్చలేని చంద్రుడు చేసినట్టేనని అన్నారు. మరో సీనియర్ నాయకుడు మాజీ డిసిసిబి వైస్ చైర్మన్ చింతలపాటి శ్రీనివాసరావు మాట్లాడుతూ 2019 ఎన్నికల్లో దొడ్డి దారిన 600 గెలిచిన నీవు అవకాశాన్ని ఉపయోగించుకోకుండా చేసిన అక్రమాల వల్ల గత ఎన్నికల్లో 60 వేల ఓట్లతో ఓడిపోయామని, నీవల్ల బీసీ అనే పదానికి విలువ లేకుండా పోయిందని అన్నారు. గత ఎన్నికల్లో 30 వేల మంది టిఆర్ఎస్ కార్యకర్తలు ఎమ్మెల్యే అభ్యర్థిగా మల్లయ్య వద్దని కాంగ్రెస్ పార్టీలో చేరారని గుర్తు చేశారు. గత ప్రభుత్వంలో ఎమ్మెల్యేగా ఉన్న మల్లయ్య యాదవ్‌కు, కోదాడ ఎంపీపీ కవితా రెడ్డిలు బెదిరించి డిమాండ్ చేసి డబ్బులు వసూలు చేశారని ప్రజల దగ్గర ఎంతైనా తీసుకో మాకు అడిగినంత ఇవ్వాల్సిందేనని బెదిరిచ్చారు అని మట్టి వ్యాపారులు ముగ్గురు వ్యక్తులు కాంగ్రెస్ నాయకుల విలేకరుల సమావేశంలో ఆరోపించారు. ఎమ్మెల్యేగా పద్మావతమ్మ గెలిచాక స్వేచ్ఛగా మట్టి తోలుకుంటున్నామని ప్రజలకు తక్కువ రేటుకు అందిస్తున్నామని కాంగ్రెస్ నాయకులకు కానీ కార్యకర్తలు కానీ ఎవరు కూడా ఒక పైసా మమ్మల్ని ఇవ్వమని అడగడం లేదని వారన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కాంపాటి శ్రీను, శ్రీనివాసరెడ్డి, పాలూరి సత్యనారాయణ, గుండెల సూర్యనారాయణ, సుశీల రాజు, కట్టేబోయిన శ్రీనివాస్ యాదవ్, దేగ శ్రీధర్,రజనీ కాంత్, బాగ్దాద్, ధావల్, ముస్తఫా, రాఘవరెడ్డి పాల్గొన్నారు.

## యస్సీ బాలికల వసతి గృహంలో విద్యుత్ మరమ్మత్తులు చేయించిన బిజెపి అధ్యక్షులు పందుల సత్యం గౌడ్



చండూరు, మేజర్‌న్యూస్ : మున్సిపల్ కేంద్రంలో ఉన్న ఎస్సీ బాలికల వసతి గృహంలో సరిపడా లైట్లు లేక చీకటిగా ఉందనే విషయం తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ మున్సిపల్ అధ్యక్షులు పందుల సత్యం గౌడ్ తన సొంత నిధులతో విద్యుత్ మరమ్మత్తులు చేయించి, వైరింగ్, లైట్లు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాత్రి పూట లైట్లు సరిగా లేని కారణంగా ఆడబిడ్డలు భయభ్రాంతులకు గురవుతుండటం, అసలే వర్షాకాలం కావడంతో విషపూరిత జీవులు సంచరించే సమయం కావడంతో సమస్యను త్వరగా పరిష్కరించాలనే లక్ష్యంతో వెంటనే స్పందించి నా సొంత ఖర్చుతో లైట్లు వేయించానని ఆయన తెలిపారు. అదే విధంగా భవనం పై కప్పు పెచ్చులు ఊడిపడుతుందని, మౌళిక వసతులు సరిగా లేవని ఆవేదన వ్యక్తం చేశారు. వెంటనే సంబంధిత అధికారులు, స్థానిక శాసనసభ్యులు స్పందించి భవనం మరమ్మత్తులు చేయించాలని విధ్యార్థులు చదువుకునేందుకు, నిద్రించేందుకు వసతి గృహంలో త్వరితగతిన మౌళిక సదుపాయాలు కల్పించాలని కోరారు.

## సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయండి

### విలేకరుల సమావేశంలో జూలకంటి రంగారెడ్డి

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : కార్మిక కర్షక రైతన్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ నేడు తలపెట్టిన దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెను జయప్రదం చేయాలని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక సిపిఎం కార్యాలయంలో ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. మోడీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 11 సంవత్సరాలు దాటిందని అనేక ప్రజా వ్యతిరేక విధానాలను అమలు చేసి ప్రజలపై భారాలు మోపుతున్నాడని ఆరోపించారు. గత ప్రభుత్వాలకు తీసుపోనీ విధంగా ఈ ప్రభుత్వం ప్రజా సంక్షేమాన్ని విస్మరిస్తూ ప్రజా వ్యతిరేక విధానాలను అవలంబిస్తుందని విమర్శించారు. ఈ చట్టాలు ఇప్పటికే బీజేపీ పాలిత రాష్ట్రాల్లో అమలవుతుందని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్న తెలంగాణ కర్ణాటక రాష్ట్రాలలో కొత్త చట్టాలు అమలు చేసేందుకు చూడడం సరైనది కాదు అన్నారు. మోడీ చట్టాలకు వ్యతిరేకంగా పోరాటాలు చేస్తున్నామని ఒకపక్క చెపుతూనే మరొక తెలంగాణలో 10 విధానాన్ని అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డి చెప్పడం విడ్డూరంగా ఉందన్నారు. తక్షణమే ఆ ఆలోచనలను ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేశారు. కొత్త చట్టాల రద్దు కోసం నేడు జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మెలో కార్మికులు కర్షకులు రైతులు ఉద్యోగులు ఉపాధి కూలీలు సంఘటిత అసంఘటితంగా కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు. ఈ సమావేశంలో సిపిఎం రాష్ట్ర కమిటీ సభ్యులు డబ్బికార్ మల్లేష్, జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వీరేపల్లి వెంకటేశ్వర్లు, మండల కార్యదర్శి రవి నాయక్, నాయకులు బావాండ్ల పాండు, తిరుపతి రామ్మూర్తి, సత్యనారాయణ రావు, కోటి రెడ్డి, పిల్లుట్ల సైదులు చౌగాని వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## మిర్యాలగూడ అధ్యక్షుడిగా కొట్టే అశోక్ నియామకం



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : సమాచార హక్కు చట్టం 2005 సమాచార హక్కు సాధన స్రవంతి మిర్యాలగూడ మండల అధ్యక్షుడిగా కొట్టే అశోక్ ను నియామకం చేస్తున్నట్లు రాష్ట్ర అధ్యక్షుడు చిలుముల కొండల్,రాష్ట్ర ప్రధాన కార్యదర్శి దేవులపల్లి కార్తీక్ రాజు చేతులమీదుగా నియామక పత్రాన్ని కొట్టే అశోక్ కు అందజేశారు. మంగళవారం ఎన్ఎస్పి విశ్రాంతి భవనంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు కొండల్ మాట్లాడుతూ సమాజంలో జరుగుతున్న అవినీతిపై సమాచార హక్కు చట్టం వెరుకుతీసేందుకు ఆయుధం ల పనిచేస్తుందని వారన్నారు. కొట్టే అశోక్ మాట్లాడుతూ నా మీద నమ్మకంతో నా నియామకానికి సహకరించిన ప్రతి ఒక్క సమాచారాకు సాధన స్రవంతి కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో అనిల్ హరికృష్ణ రమేష్ అభి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

### ఎమ్మెల్యే కుంభంకు

## ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన జైనపల్లి గ్రామస్తులు



బీబీనగర్, మేజర్‌న్యూస్ ః మండంలంలోని జైనపల్లి గ్రామంలో పెద్దమ్మ తల్లి దేవాలయం పున ర్ నిర్మాణానికి సిజియఫ్ నిధుల ద్వారా 50లక్షల రూపాయలు మంజూరు చేయించిన భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డికి కాంగ్రెస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు దూడల మధు గౌడ్ ఆధ్వర్యంలో మంగళవారం జైనపల్లి గ్రామస్తులు హైదరాబాద్‌లోని ఎమ్మెల్యే నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి ఘనంగా సన్మానించి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బెజ్జంకి నరేందర్ రెడ్డి,నాయకులు మోరిగాడి బాల్ నరసింహ గౌడ్,బెజ్జంకి అమరేందర్ రెడ్డి,దిరాజ్ సంఘం పెద్దమ్మ తల్లి దేవాలయ కమిటి చైర్మన్ నకిర్త హరీష్ ముదిరాజ్, కమిటి సభ్యులు సోం ప్రేమ్,కృష్ణ,సత్తయ్య,ఆరుముల రాజు,నరసింహ, ముదిరాజ్ సంఘం సభ్యులు,తదితరులు పాల్గొన్నారు.

### అండర్ గ్రౌండ్ డ్రైనేజీ ఏర్పాటు చేయాలని

## మున్సిపల్ కమిషనర్‌కు వినతి



చిట్యాల, మేజర్‌న్యూస్ : చిట్యాల మున్సిపాలిటీ పరిధిలోని భాగ్యనగర్‌కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీని ఏర్పాటు చేయాలని కాలనీవాసులు మంగళవారం చిట్యాల మున్సిపాలిటీ కమిషనర్ దండు శ్రీనుకు వినతి పత్రం సమర్పించారు. అనంతరం భాగ్యనగర్ కాలనీలో ఖాళీ ప్లాట్‌లలో మద్యం సేవిస్తూ కాలనీవాసులకు ఇబ్బందులు కలిగిస్తున్నారని దాని నివారణ కోసం పోలీస్ పెట్రోలింగ్ ఏర్పాటు చేయాలని కోరుతూ వినతి పత్రాన్ని ఎస్ఐ మామిడి రవికుమార్‌కు సమర్పించారు. ఈ కార్యక్రమంలో భాగ్యనగర్ కాలనీ సంక్షేమ సంఘం అధ్యక్షులు యాదగిరి రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుత్తా సతీష్ రెడ్డి, ఉపాధ్యక్షులు గంజి యాదగిరి, కోశాధికారి గంజి శ్రీనివాస్, కుకుడాల గోవర్ధన్, చెరుపల్లి గోవర్ధన్, అంతటి వెంకటేష్, వడ్డేపల్లి నరసింహ, కర్నాటి లక్ష్మణ్, బి.సాంబమూర్తి తదితరులు పాల్గొన్నారు.

## గుర్తింపు లేని పాఠశాలను సీజ్ చేసిన ఎంఈఓ బాలునాయక్

మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ పట్టణంలో రెడ్డి కాలనీలో ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న వీకే కోగంటి ఇంటర్నేషనల్ స్కూల్ ని మండల విద్యాధికారి సీజ్ చేయడం జరిగింది.



## రైతులకు ఉచితంగా విత్తనాలను పంపిణీ

### ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి



మిర్యాలగూడ టౌన్, మేజర్‌న్యూస్ : మిర్యాలగూడ మండలం కేంద్రంలో మంగళవారం రైతు వేదిక నందు వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతు నేస్తం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అనంతరం మిర్యాలగూడ డివిజన్ పరిధిలోని అడుగు దులపల్లి దామరచర్ల, మాడుగులపల్లి మండల రైతులకు కంది చిరు సంచుల రకాలు ఎల్ఆర్‌జి 52 పిఆర్జి 176 పిఆర్‌జిఎల్ ఆర్ 105 రకాలను ఉచితంగా ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, ఎమ్మెల్సీ కేతావత్ శంకర్ నాయక్ వారి చేతుల మీదుగా రైతులకు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఇన్‌చార్జ్ ఏడిఏ మిర్యాలగూడ ధీరావత్ సైదానాయక్, మాడ్గులపల్లి మండల వ్యవసాయ అధికారి శివరాం, దామరచర్ల మండల వ్యవసాయాధికారి, రూసేందిరమణి మండల వ్యవసాయ అధికారి సరిత, ఏఈవోలు సైదులు, పార్వతి, ప్రియాంక, నరేష్, లావణ్య, రమేష్ రెడ్డి, అఫ్రీన్ రైతులు పాల్గొన్నారు.

## ఓటర్ల మార్పులు చేర్పుల పై తక్షణమే చర్యలు చేపట్టాలి

### అదనపు కలెక్టర్ వీరారెడ్డి



యాదగిరిగుట్ట, మేజర్ న్యూస్ : కొత్త ఓటరు నమోదు, మార్పులు, చేర్పులు, మరణించిన వారిని తొలగించుట బూత్ లెవెల్ ఆఫీసర్స్ పూర్తి అవగాహన కలిగి ఉండాలని రెవిన్యూ అదనపు కలెక్టర్ వీరారెడ్డి అన్నారు. మంగళవారం యాదగిరిగుట్ట మండలంలోని జడ్పీహెచ్‌ఎస్ పాఠశాలలో ఎలక్షన్ కమిషన్ ఆదేశాల మేరకు మండలాల్లో బూత్ లెవెల్ ఆఫీసర్స్‌కు జాతీయ శిక్షణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ ఫారం 6, 7,8 ఫారం నిర్వహణ పట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటు హక్కు నమోదు చేసుకోవచ్చన్నారు. ఓటర్ జాబితాలో అవసరమైన చోట పాత ఫోటోలు తొలగించి, ఓటర్ల నూతన ఫోటోలు అప్లోడ్ చేయాలన్నారు. పేర్లలో తప్పులను సవరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఓటర్ల జాబితాలో ఎలాంటి తప్పులు లేకుండా క్షేత్రస్థాయిలో పరిశీలించి సవరించాలన్నారు. ఫారం 6 ద్వారా కొత్త ఓటర్లు నమోదు చేయాలని కుటుంబ సభ్యులంతా ఒకే పోలింగ్ కేంద్రంలో ఓటు నమోదు అయ్యేలా చూడాలని బూత్ లెవెల్ అధికారులకు సూచించారు. మరణించిన వారి పేర్లను తొలగించేందుకు నిబంధనలు పాటించి ఫారం 7 ద్వారా తొలగించాలని, మరణ ధ్రువీకరణ పత్రం తప్పనిసరిగా పొందాలని తెలిపారు. షిఫ్టింగ్, పేరు మార్పిడిలు కొరకు ఫారం 8 వినియోగించాలన్నారు. అనంతరం యాదగిరిగుట్ట లోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు అందజేస్తున్న మధ్యాహ్న భోజన పథకాన్ని అదనపు కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మధ్యాహ్నం భోజనం కింద విద్యార్థులకు అందిస్తున్న భోజనాన్ని పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం నాణ్యమైన ఆహారం అందిస్తున్నారా లేదా అని వార్డెన్, సంబంధిత అధికారిని అడిగి తెలుసుకున్నారు. మెనూ ప్రకారం తాజా కూరగాయలతో విద్యార్థులకు నాణ్యమైన ఆహారం అందిం చాలని అదనపు కలెక్టర్ అన్నారు. తదుపరి అదనపు కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడుతూ మెనూ ప్రకారం రోజు రుచికరమైన ఆహారం అందిస్తున్నారా అని అడిగి తెలుసుకున్నారు. నాణ్యమైన ఆహారం తీసుకుంటూ జ్ఞాపకశక్తిని పెంచుకొని మంచిగా చదువుకొని మంచి మార్కులతో ఉత్తీర్ణత పొందాలని అదనపు కలెక్టర్ విద్యార్థులకు సూచించారు. సంబంధిత అధికారులు ఉన్నారు.

## శాశ్వత నిత్య ప్రసాద వితరణ స్కీమ్‌నకు విరాళం

### ఈవో వెంకట్రావు ఐఏఎస్



యాదగిరి కొండ, మేజర్‌న్యూస్ : మంగళవారం ఎస్.వెంకట్రావ్ కార్యనిర్వహణాధికారి జులై 2025 మాసము వేతనము నుండి లక్షరూపాయలు శాశ్వత నిత్య ప్రసాద వితరణ స్కీమ్‌నకు విరాళం అందజేశారు. ఎస్.వెంకట్రావ్ కార్యనిర్వాహణాధికారి భక్తుల సౌకర్యార్థము శ్రీ స్వామి వారి దర్శనార్థము విచ్చేయు భక్తులకు నుండి శనివారము మినహా మిగతా రోజులలో పులిహోర ప్రసాదము, శనివారము లడ్డు నిరంతరముగా ప్రసాదము వితరణ పథకము ప్రారంభించినారు. ఆ సందర్భంగా తను సర్వీసులో ఉన్నంత కాలము ఇట్టి స్కీంనకు ప్రతి నెల తన వేతనము నుండి లక్ష రూపాయలు చెల్లించగలనని తెలియజేసినారు. తెలియజేసిన విధముగానే మంగళవారం విరాళము అందజే శారు. గతములో 15.06.2025న రూ.మూడు లక్షలు ప్రస్తుతం లక్ష వెరసి నాలు గు లక్షలు విరాళము అందజేయుట జరిగినది. కాగా ఇట్టి స్కీమ్ వల్ల దర్శనం అనంతరము భక్తులు ఉచిత ప్రసాదం స్వీకరిస్తూ హర్షం వ్యక్తం చేయుచున్నారు దాతలు తమ నచ్చిన రోజులలో, నచ్చిన తిథిలలో లేదా ప్రతి నిత్యము వారి పేరున ప్రసాద వితరణ కొరకై వారి వారి అవకాశాన్ని భట్టి విరాళములు సమర్పించి శ్రీ స్వామి వారి కృపకు పాత్రులు కావలసినదిగా కార్యనిర్వాహణాధికారి కోరియున్నారు.

## పుష్కరిణి చెంతగల ఆంజనేయ స్వామికి ఆకు పూజ



యాదగిరిగుట్ట, మేజర్‌న్యూస్ : యాదగిరిగుట్ట లక్ష్మీనరసింహ స్వామి సన్నిధిలో మంగవారం క్షేత్రపాలకుడు ఆంజనేయ స్వామి వారికి శాస్త్రోక్తంగా నాగవల్లి దళార్చ నలు కొనసాగాయి. శ్రీ లక్ష్మీ నరసింహ స్వామికి నిత్యారాధనలు జరిగాయి. విష్ణు పుష్కరిణి చెంత గల ఆంజనేయ స్వామికి అర్చక బృందం, పురోహితులు కలకోట కార్తికాచార్యులు మాన్య సూక్త పటణాలతో అభిషేకం నిర్వంహించారు. సింధూరం వివిధ రకాల పూల మాలలతో, వెయ్యి ఒకటి తమలపాకులతో స్వామిని అలంకరించి సహస్ర నామ పటణాలతో నాగవల్లి దలార్చన నిర్వహించారు. ప్రధాన ఆలయంలో స్వయంభూలను కవచం మూర్తులను పూజించిన అర్చకులు మండపంలో ఉత్సవమూర్తులకు అభిషేకించి అర్పించారు. పాతగుట్టలో ఆంజనేయ స్వామికి ఆకు పూజ నిర్వహించారు. ఈ ఆకు పూజలో భక్తులు, స్థానికులు పాల్గొన్నారు.

### మునుగోడు మండల మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో

## ప్రత్యేక సమావేశం



మునుగోడు, మేజర్ న్యూస్ : ఇందిరా మహిళా శక్తి సంబరాలలో భాగంగా మంగళ వారం మునుగోడు మండలంలో మునుగోడు మండల మహిళా సమాఖ్య ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మండల సమాఖ్య కార్యాలయంలో ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంలో చేపట్ట బోయే కార్యక్రమాల గురించి గ్రామ సంఘం అధ్యక్షురాలకు తెలిపారు. ఈ సమావేశంలో మండల సమాఖ్య అధ్యక్షురాలు పాల్గొని అన్ని గ్రామ సంఘం అధ్యక్షురాలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో ఏపియం డి.మైసేశ్వరరావు, ఏపీఎం మంజుల, సీసీలు యస్.శ్రీనివాస్, పి.అంజయ్య, టి.శంకరయ్య, యస్.మల్లేశ్వరి, అకౌంటెంట్ రాణి, ఆపరేటర్ దుర్గ పాల్గొన్నారు.